ఆదిలాబాద్ ప్రభాత వార్త
మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్
గురువారం 22, జనవరి 2026



# అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- దంతన్‌పల్లిలో వైభవంగా గృహప్రవేశ మహోత్సవం
- నూతన గృహాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ఉట్నూర్, జనవరి 21, ప్రభాతవార్త**

మండల పరిధిలోని దంతన్‌పల్లి గ్రామంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన లింగంపెల్లి తారమ్మ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహానికి నిర్వహించిన గృహప్రవేశ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహ యజమాని తారమ్మను పట్టు చీర అందించి సత్కరించారు. అనంతరం కుమారి తండా మిగతా 2లో..



# 40 కోట్ల నిధులతో మంచిర్యాల రైల్వేస్టేషన్ ఆధునీకరణ

- టూ టౌన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల, జనవరి 21, ప్రభాతవార్త**



అమృత్ భారత్ పథకంలో భాగంగా 30 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న మంచిర్యాల రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను బుధవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి స్థానిక బీజేపీ నాయకులతో కలసి వెళ్లి పరిశీలించి జరుగుతున్న పనులను సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక హంగులతో ఎయిర్‌పోర్ట్‌లో ఉన్న సౌకర్యాలు రైల్వే ప్రయాణికులకు అందించి మెరుగైన సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్ల ఆధునీకరిస్తున్నారని రఘునాథ్ అన్నారు. దాదాపు మంచిర్యాల రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు 80 శాతం పూర్తయ్యాయని వెయిటింగ్ రూమ్, రెస్ట్ రూమ్, ఎస్కలేటర్ నిర్మాణం, టూ త్రీ ఫోర్ వీలర్ పార్కింగ్, ఇన్ అండ్ అవుట్ రోడ్, ప్లాట్ ఫామ్

మిగతా 2లో..

# నైని బొగ్గు బ్లాక్ టెండర్లలో అక్రమాలపై టీబీజీకేఎస్ ధర్నా

- సీఎం బంధువులకు కాంట్రాక్టుల కట్టబెట్టడంపై ఆగ్రహం
- శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ముట్టడి

**నస్పూర్, జనవరి 21, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ పరిధిలోని నైని బొగ్గు బ్లాక్ కాంట్రాక్టు కేటాయింపుల్లో జరిగిన అవకతవకలను నిరసిస్తూ బుధవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ముందు టీబీజీకేఎస్ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించాయి. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిగతా 2లో..



# పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- కలెక్టర్ కె. హరిత

**ఆసిఫాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:**

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, బోధన విధానాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టులను పాఠ్యాంశాలు అర్థం కాని పక్షంలో ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని, వార్షిక పరీక్షలకు ఏకాగ్రతతో సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్రీయ విద్యాలయం ద్వారా గుణాత్మక విద్య

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

**హాజీపూర్, జనవరి 21, ప్రభాతవార్త**

కేంద్రీయ విద్యాలయం ద్వారా విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన గుణాత్మక విద్య అందించబడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రధానమంత్రి కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాల ద్వారా గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల నిర్వహణ కమిటీ ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు జరుగుతూ ఉంటాయని, ఈ నేపథ్యంలో వారి పిల్లలకు విద్యా సంవత్సరంలో ఆటంకం కలగకుండా ఈ విద్యాలయాల ద్వారా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. భారత ప్రభుత్వం ప్రతి జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసి నిర్ణీత సీట్లు కల్పించడం జరిగిందని, సీట్ల ఎంపికలో పూర్తి పారదర్శకంగా లాటరీ పద్ధతిన విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, సంగీతం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళలు, చిత్రలేఖనం ఇతర విభాగాలలో రాణించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు సమాజంలో అన్ని రంగాలలో రాణిస్తూ అద్భుతాలు సృష్టించగలరని, నాయకత్వ లక్షణాలు అలవడతాయని, కష్టపడి పని చేయడం, టీం వర్క్ అలవాటు అవుతుందని తెలిపారు. ఇతర పాఠశాలలతో పోలిస్తే కేంద్రీయ విద్యాలయంలో విద్యా విధానాలు వేరుగా ఉంటాయని తెలిపారు. విద్యాలయ భవనాలలో పూర్తి సౌకర్యాలు కల్పించబడి, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే భావితరాలను తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రీ స్కూలింగ్ పద్ధతిని ప్రారంభించడం జరిగిందని, విద్యాలయంలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడం జరిగిందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, అన్ని రంగాలలో క్రీడా స్ఫూర్తితో ఉండాలని, గెలుపు మాత్రమే కాకుండా అందరితో స్నేహభావంతో కలిసి ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనము భవన నిర్మాణ పనులను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. బాలల సంరక్షణ కొరకు 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య నిధులతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని, పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్

# వ్యాధి నిరోధక వ్యాక్సిన్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**హాజీపూర్, జనవరి 21, ప్రభాతవార్త:**

వ్యాధి నిరోధక వ్యాక్సిన్‌లపై ప్రజలకు అవగాహనా కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్. అనిత అన్నారు. బుధవారం హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నంనూర్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఆకస్మికంగా సందర్శించారు. ఈరోజు జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు లలో వ్యాధి నిరోధక టీకాలు ఇస్తున్నట్లు వ్యాధి నిరోధక శక్తి పెరగడానికి పుట్టినప్పటి నుండి 16 సంవత్సరముల వరకు వ్యాక్సినేషన్ కార్యక్రమాలను వ్యాధి నిరోధక టీకాలు పిల్లలకు ఆరోగ్య వివరాలు అందుకోసమని మనము వ్యాధులు రాకుండా తీసుకోవలసిన వ్యాక్సిన్‌ల గురించి ప్రజలకు తెలియజేయాలని ముఖ్యంగా తల్లులకు ఈ రకమైన వ్యాక్సిన్లు ఇప్పించాలని కోరినారు. జిల్లాలోని అన్ని ఉపకేంద్ర పరిధిలో ఆరోగ్య కార్యకర్తలు వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముందు పిల్లల వివరములను దగ్గర ఉంచుకోవాలని పిల్లలందరికీ వ్యాక్సినేషన్ కార్యక్రమం సక్రమంగా సరైన సమయంలో అందించాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సుజాత ఉన్నారు. నవనూరు ఉప కేంద్రంలో ఈరోజు అందించిన వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పరిశీలించినారు. ముఖ్యంగా జిల్లాలో ఈ క్రింది విధంగా ప్రజలలో ఈ క్రింది వ్యాక్సిన్లు తీసుకుంటే ఎలాంటి ఉపయోగం ఉంటుందో వాక్సిన్ ను వాటి వివరాలను తెలియజేయాలని,ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో ఈ క్రింది వాక్సిన్లు వాటి ద్వారా వ్యాధి నిరోధక శక్తి వ్యాధులు రాకుండా చర్యలు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పీహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పర్యటన

**ఆసిఫాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:**

కుమురంభీమ్ జిల్లాలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గురువారం పర్యటించనున్నట్లు డిప్యూటీ సీఎం ప్రైవేట్ సెక్రటరీ భాస్కర శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉట్నూరు నుండి బయలుదేరి ఉదయం 10:30 గంటలకు జైనూరు మండలం జంగాం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు అందజేత, 12 గంటలకు భూసిమెట్ట గ్రామంలో సిసి రహదారులు, డ్రైనేజీలో నిర్మాణానికి శంకుస్థాపన, మధ్యాహ్నం 1:00గంటకు కెరమెరి మండలం మోడీ ఆశ్రమ పాఠశాల సందర్శించి లబ్ధిదారులకు వ్యవసాయ పరికరాలను అందించి వారితో మాట్లాడడం, మధ్యాహ్నం 2 గంటలకు ఆసిఫాబాద్ కలెక్టరేట్ లో నాలుగు సబ్ స్టేషన్లకు, విద్యుత్ సర్కిల్ కార్యాలయానికి శంకుస్థాపనలు చేసి, అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెడుతున్న సఫారీ వాహనాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్ లో విద్యుత్ అధికారులతో ఆ శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించి 4:30 గంటలకు మంచిర్యాల జిల్లాకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

గ్రామంలో యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూల్ ను కొబరి కాయ కోటి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి నిరుపేదకు సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించామని తెలిపారు. ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, ఇప్పటివరకు జిల్లాకు రూ.150 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తూ, పనుల పురోగతిని బట్టి వారం వారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, మంత్రి లక్ష్మణ్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు గ్రామస్తులు డప్పు వాయిద్యాలు, పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గృహ యజమాని తారమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులకు మంత్రులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రికి అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అచల్ మహాజన్, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మట్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# 40 కోట్ల నిధులతో మంచిర్యాల రైల్వేస్టేషన్ ఆధునీకరణ

(మొదటిపేజీ తరువాయి)

పనులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలో టూ టౌన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. వచ్చే 2,3 నెలల్లో మంచిర్యాల రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తి అయ్యి అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి రానుందని తెలిపారు. త్వరలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మంచిర్యాల రైల్వే స్టేషన్ పనుల పర్యవేక్షణకు రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, పెద్దపల్లి పురుషోత్తం, గోలి రాము, మున్నరాజ సిసోడియా, ఆకుల అశోక్ వర్ధన్, మోటపలుకుల తిరుపతి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, పట్టి వెంకట కృష్ణ, అమిరిశెట్టి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నైని బొగ్గు బ్లాక్ టెండర్లలో అక్రమాలపై టీబీజీకేఎస్ ధర్నా

(మొదటిపేజీ తరువాయి)

కేటీఆర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మికులు, యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జీఎం మునిగంటి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్ రెడ్డికి అక్రమంగా టెండర్లు కేటాయించారని ఆరోపిస్తూ నినాదాలు చేశారు. తెలంగాణ ప్రజల సొమ్మును దోచిపెట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం స్కాములకు తెరలేపిందని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా పాలన పేరుతో ముఖ్యమంత్రి తన కుటుంబ సభ్యులకు రాష్ట్ర సంపదను పంచుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పారదర్శకంగా జరిగిన టెండర్ల ప్రక్రియను మార్చి, ప్రస్తుతం సైట్ విజిట్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. దీనివల్ల శ్రీరాంపూర్ ఓసి2 ఎక్స్టెన్షన్, ఇందారం ఓసి ప్రాజెక్టుల ఓబీ పనుల్లో వేల కోట్ల రూపాయల దోపిడీకి కాంగ్రెస్ ప్రభుత్వం రూపకల్పన చేసిందని ఆరోపించారు. గతంలో ఓబీ కాంట్రాక్టర్లకు సింగరేణి సంస్థే డీజిల్ సరఫరా చేసి లాభాలు పొందేదని, ఇప్పుడు ఆ బాధ్యతను కాంట్రాక్టర్లకే అప్పగించి సంస్థకు నష్టం చేకూరుస్తున్నారని నేతలు పేర్కొన్నారు. సింగరేణి నిధులతో ఫుట్‌బాల్ క్రీడలు నిర్వహించిన ముఖ్యమంత్రి, సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎందుకు జరపలేదని ప్రశ్నించారు. గతేడాది మార్చి నుండి మెడికల్ బోర్డు నిర్వహించకుండా కారుణ్య నియామకాలను అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, కార్మికులు ఈ అన్యాయాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ నడిపెల్లి విజిత్ కుమార్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు బండి బండి రమేష్, బిఆర్ఎస్ నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కురి సుబ్బయ్య, టీబీజీకేఎస్ నాయకులు పానుగంటి సత్తయ్య, అన్వేష్ రెడ్డి, ఎండి లాల, గడ్డం వెంకట్ రెడ్డి, గడ్డం మైపాల్ రెడ్డి, గొర్ల సంతోష్, ఉత్తేజి రెడ్డి, తొంగల రమేష్, పిట్ సెక్రటరీలు గడ్డం మల్లయ్య, జైపాల్ రెడ్డి, కురుమ వికాస్, సురేందర్ రెడ్డి, చిప్ప రమేష్, రాజిరెడ్డి, తిరుపతి రావు, సముద్రాల అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్లుగా సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న జాతర

**★ భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకి మొక్కులు సమర్పించిన జీఎం రాధాకృష్ణ**
**★ జనవరి 28 నుంచి 31 వరకు జాతర ★ అన్ని ఏర్పాట్లు పూర్తి**

మందమర్రి, జనవరి 21, ప్రభాతవార్త

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ బుధవారం ఆర్.కే-01ఏ గని సమీపంలో ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే సమ్మక్క-సారలమ్మ జాతరలో ముఖ్యఅతిథిగా పాల్గొని, అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా జీ.ఎం. మాట్లాడుతూ, తెలంగాణలో జరిగే అతిపెద్ద గిరిజన జాతరలలో సమ్మక్క-సారలమ్మ జాతర ఒకటని, అటువంటి మహత్తర జాతరను మందమర్రి ఏరియాలోని ఆర్.కే-01ఏ గని వద్ద సంప్రదాయబద్ధంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. జనవరి 28 నుండి 31, 2026 వరకు జరగనున్న జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. 1985లో సింగరేణి ఉద్యోగులు మొక్కులు చెల్లించేందుకు మేడారానికి వెళ్లడంతో గనుల్లో గైర్హాజరు పెరిగిన నేపథ్యంలో, యాజమాన్యం ఆలోచించి 1986 నుండి ప్రతి రెండేళ్లకు ఒకసారి అన్ని ఏరియాల్లో జాతర నిర్వహించే విధానాన్ని ప్రారంభించిందని గుర్తు చేశారు. అప్పటి నుంచి దాదాపు 40 ఏళ్లుగా ఈ జాతరను వైభవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రామకృష్ణాపూర్, మందమర్రి తదితర చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు, ఉద్యోగులు వేలాదిమందిగా హాజరై అమ్మవారి దర్శనం చేసుకొని కృపాకటాక్షాలు పొందుతున్నారని తెలిపారు. సింగరేణి యాజమాన్యం, అన్ని కార్మిక సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయడం వల్లే ఈ జాతర ఇంత ఘనంగా జరుగుతోందని అన్నారు. జాతరకు విచ్చేసే భక్తులకు తాగునీరు, విద్యుత్ దీపాలు, పోలీసు బందోబస్తు, సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి బస ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా వ్యవస్థ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. మందమర్రి ఏరియా చుట్టుపక్కల ప్రజలు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో జాతరకు హాజరై అమ్మవారి



ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. జాతర ఏర్పాట్లలో సహకరించిన అన్ని విభాగాల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, రామకృష్ణాపూర్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, కే.కే.ఓ.సి ప్రాజెక్టు ఆఫీసర్ మల్లయ్య, గ్రూప్ ఏజెంట్లు రాంబాబు, ఖాదీర్, ఏరియా ఇంజనీర్ ఈ ఎం బాలాజీ భగవతి జ, డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఐఈడి కిరణ్ కుమార్, డీజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్.వి.ఎస్.ఆర్.కే. ప్రసాద్, సివిల్ ఎస్.ఈ శ్రీధర్, ఎన్విరాన్‌మెంటల్ అధికారి వెంకట్ రెడ్డి, పర్చేస్ అధికారి బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, డిప్యై మేనేజర్ ఐటి రవి, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో ఎంపీడీవో అరుణ రాణి

## మొబైల్ వాడకంతో ఆటలకు దూరమవుతున్న యువతరం

దిలావర్‌పూర్, జనవరి 21, ప్రభాతవార్త

మొబైల్ వాడకం వల్ల నేటి యువతరం మైదానపు ఆటలకు దూరం చేసిందని ఎంపీడీవో అరుణ రాణి అన్నారు. బుధవారం దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న సీఎం కప్ ఉత్సవాలలో పాల్గొన్నారు. అంతకుముందు క్రీడాజ్యోతి వెలిగించి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణ రాణి మాట్లాడతూ విద్యార్థులలో క్రీడలలో వెలికి తీసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. క్రీడలు దేహదారుఢ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. గెలుపు ఓటములు సహజమని ఓటమి గెలుపుకు తొలిమెట్టు అని అన్నారు. కప్ లక్ష్యంగా పెట్టుకొని ప్రతిరోజు చక్కని సాధన చేయాలని సూచించారు. తదనంతరం విద్యార్థులకు టీ షర్టు పంపిణీ చేశారు. ఇందులో మండల విద్యాధికారి సదానందం, వ్యాయామ ఉపాధ్యాయులు అంబాజీ, శారదా, జయ, ఈవో, గ్రామ కార్యదర్శి మహేందర్, మదేగం సర్పంచ్ మారుతి, ఉపసర్పంచ్ సుకేష్, వార్డు మెంబర్లు ఉన్నారు.



విద్యార్థులకు క్రీడాసామాగ్రి అందజేస్తున్న ఎంపిడివో లక్ష్మీకాంత్

## సీఎం కప్ పోటీలు ప్రారంభం

సారంగాపూర్, జనవరి 21, ప్రభాతవార్త:

మండలంలోని పో న్కుర్ క్లస్టర్, జామ్ క్లస్టర్లలో బుధవారం సీఎం కప్ పోటీలను ఎంపీడీవో లక్ష్మీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని జిల్లా, రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లేందుకు గ్రామీణ యువతకు ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఆది, సర్పంచులు బల్గూరి అజయ్, కొత్తింటి మల్లేష్, కొమ్ము సురేందర్, కైలాష్, ప్రతాప్, ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, పిఇటీలు, పంచాయితీ కార్యదర్శులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

జన్నారం, జనవరి 21, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ బుక్యా జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు బుధవారం పొనకల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి క్యాలెండరును ఆవిష్కరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు పార్టీ తరపున పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, జిల్లా నాయకులు సిటిమల భరత్ కుమార్, మండల నాయకులు ఫ జల్ ఖాన్, ఓల్లాల నరసాగౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు దాసరి శ్రీనివాస్, సాగర్, ప్రవీణ్, కొండపల్లి మహేష్, ముదురుకోల రవి, కూడల శ్రీధర్ రావు, ఐలవేణి రవి, కుంభాల రాజన్న, అజీమ్, చాకలి రాజు ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## మానెగూడ గ్రామంలో దుప్పట్ల పంపిణీ

లక్షెట్టిపేట, జనవరి 21, ప్రభాతవార్త

మండలంలోని జెండా వెంకటాపూర్ గ్రామ పంచాయతీ మానేగూడ గ్రామంలో బుధవారం రోజున పుండ్రు భూమా రెడ్డి 4వ వర్థంతి సందర్భంగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేట ఎంపీడీవో సరోజకిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా మామ పేరు మీద 27 కుటుంబాలకి దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం తన పేరు మీదుగా ఏదో ఒక గ్రామం ఎంచుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. దీనివల్ల కొంత మందికి మేలు జరుగుతుందని తెలిపారు.

# హెల్మెట్ ధరించి వాహనాలు నడపండి

సారంగాపూర్, జనవరి 21, ప్రభాతవార్త:

హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. బుధవారం మండలంలోని స్వర్ణ గ్రామంలోని మార్కెట్ ఏరియాలో యువకులకు హెల్మెట్ వినియోగం పైన అవగాహన కల్పించాడు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ హెల్మెట్ ధరించి తమ ప్రాణాలకు రక్షణ కల్పించుకోమన్నారు. అతివేగంగా ప్రయాణం చేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. దాని ద్వారా తమకు, తమ తల్లిదండ్రులకు, ఎదుటివారికి ఇబందులు ఎదురైతయని అన్నారు. రోడ్డు భద్రతలో భాగంగా ద్విచక్ర వాహనాలు నడుపు సమయంలో అందరూ తప్పకుండ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కోరారు. ఏదైనా ప్రమాదాలు జరిగినపుడు క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించినట్లయితే ప్రాణ నష్టం జరగకుండా చూడవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మాధవ్ లింగరం, శ్రీలత పాల్గొన్నారు.




రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై శ్రీకాంత్

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాక సందర్భంగా పటిష్ట బందోబస్తు

జన్నారం, జనవరి 21, ప్రభాతవార్త



కేస్లాపూర్ లో జరుగుతున్న నాగోబా జాతర దర్శనానికై ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క జన్నారం కేంద్రం మీదుగా బయలుదేరనున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై గొల్లపల్లి అనూష మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆసియాలోనే ఆదివాసీల రెండో అతిపెద్దదైన నాగోబా జాతరకు నాగోబా స్వామి దర్శనం కొరకై ఉప ముఖ్యమంత్రి జన్నారం మీదుగా వెళుతున్నందున ఎలాంటి ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ సమస్యలు ఎదురవ్వకుండా పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని అన్నారు.

# వైభవంగా మార్కండేయ జయంతి వేడుకలు

**- ఆధ్యాత్మిక శోభతో పులకించిన ఆలయ ప్రాంగణం**
**- భక్తిశ్రద్ధలతో రుద్ర హోమం, అన్నప్రసాద వితరణ**

**నస్పూర్, జనవరి 21, ప్రభాతవార్త**

నస్పూర్ పద్మశాలి సంఘం, శ్రీ లక్ష్మి గణపతి శివ మార్కండేయ మహదుర్గ దేవాలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పతాకావిష్కరణ చేశారు. ఆలయ అర్చకులు రాంబట్ల ఆనంద్ శర్మ, సాత్విక్, ఆకాష్ బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా రుద్ర హోమం నిర్వహించారు. భక్తుల శివనామ స్మరణ, జై మార్కండేయ నినాదాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు భారీస్థాయిలో అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్-ఉమారాణి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. ఆలయ కమిటీ ప్రతి ఏటా మార్కండేయ జయంతితో పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను క్రమశిక్షణతో నిర్వహించడం అభినందనీయమన్నారు. కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలు భగవంతుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సింగరేణి యాజమాన్యం తరపున ఆలయ అభివృద్ధికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం, ఆలయ కమిటీ అధ్యక్షులు చిలగాని బొడ్డయ్య, సిరిపురం రామన్న, మహిళా అధ్యక్షురాలు చిప్ప సులోచన, మాటేటి వెంకన్న, కొండా శ్రీనివాస్, కుందారపు రమేష్, తౌటం మల్లేష్, పెరుమాండ్ల సరోజన, చిప్ప రాజబాబు, సబ్బని భాస్కర్, కటకం లక్ష్మణ్, ఆడెటి రాజన్న, కుందారపు రాములు, క్యాతం రాజేష్, ఆడెటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**మంచిర్యాల, జనవరి 21, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51 వ వార్డు లక్ష్మీ నగర్ కాలనీలో బుధవారం శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పద్మశాలీయుల ఋషి, సంస్ఋృతి, పద్మశాలీయుల కుల దైవమైన శ్రీ భక్త మార్కండేయుని జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని ముందుగా శ్రీ భక్త మార్కండేయ చిత్రపటానికి పలువురు పద్మశాలి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51 వార్డు లక్ష్మీ నగర్‌లో శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని, అదేవిధంగా పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో ముందు అంచులో ఉండాలని ఇలా జరగాలంటే రాజకీయాంగా మన పద్మశాలీయూలు రాణించాలని, రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో అవకాశం ఉన్న వార్డులలో లక్షెటిపేట, మంచిర్యాల, చెన్నూరు, కేతనపల్లి, బెల్లంపల్లిలో మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేసి గెలుపొంది, మన సత్తా చాటాలని ఈ సందర్భంగా కోరారు. పద్మశాలీయులు గెలుపుకు ఇతర మన మిత్రులైన ఎస్సీ, ఎస్టీలు గాని బీసీలను కూడా కలుపుకొని ఎన్నికల్లో పోటీ చేసి వాళ్ల సహకారంతో గెలుపుకు బాటలు వేసుకోవాలని కోరగా, అదేవిధంగా మన మంచిర్యాల జిల్లాలో గ్రామస్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా రాజకీయాలకు అతీతంగా మన పద్మశాలీలు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు. కొందరు నాయకులు రాష్ట్ర అదేవిధంగా అఖిలభారత పద్మశాలి సంఘాల పేరుతో మన కులస్తులను వారి రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారనే విషయాన్ని మన కులస్తులు గమనించాలని, మన పద్మశాలి సంఘం నాయకులని చెప్పుకునే కొందరు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో కలిసి ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకులను గుర్తించి వారి స్వార్థ ప్రయోజనాలకు కులస్తులు బలి కావద్దని, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, నైజాం ప్రభుత్వానికి రజాకార్ల దాష్టికానికి వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసిన గొప్ప నాయకుడు, తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలో కూడా విరోచితంగా పోరాటం చేసి , తెలంగాణ రాష్ట్రం కోసం తన చేనేత జౌళి శాఖ మంత్రి పదవిని కూడా త్యాగం చేసిన త్యాగధనుడు కొండ లక్ష్మణ్ బాపూజీ గారి స్ఫూర్తితో మన హక్కుల కోసం సమస్యల



మార్కండేయ జయంతి వేడుకల్లో పాల్గొన్న పద్మశాలి సంఘం, ఆలయ కమిటీ సభ్యులు

పరిష్కారం కోసం పోరాటం చేయాలని, మూడు తరాల ఉద్యమ నాయకుడు, కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలో నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, స్థానిక ప్రజాప్రతినిధులను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు బుర్ర జ్ఞాని, కార్యదర్శి అడిచర్ల రాజేశం, నాయకులు చిప్ప రామస్వామి, ఎం సత్యనారాయణ, కొండ శంకరయ్య, వెంకటేశ్వర్, దేవులపల్లి రామస్వామి, కే ముని, తదితర మహిళలు పాల్గొన్నారు. అనంతరం శ్రీ మార్కండేయ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ చేశారు.



## రోగులకు పండ్లు పంపిణీ..

**జన్నారం, జనవరి 21, ప్రభాతవార్త**

శ్రీ భక్త మార్కండేయ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెట్పల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు కందుల రమేష్, ప్రధాన కార్యదర్శి అయ్యోరి శ్రీనివాస్, కమిటీ సభ్యులు చెట్పల్లి రాజమోళి, పోతు వేణు, రాము, రంజిత్, సత్యం, నారాయణ, ప్రదీప్, శ్రీనివాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**వాంకిడి, జనవరి 21, ప్రభాతవార్త :**

వాంకిడి మండల కేంద్రంలో ఘనంగా మార్కండేయ జయంతి పద్మశాలి సంఘం అధ్యక్షులు ఒడ్డపెల్లి సతీష్ అధ్వర్యంలో నిర్వహించారు ఈ



రుద్ర హోమం నిర్వహిస్తున్న దృశ్యం

సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ మార్కండేయ మహర్షి హిందూ సంప్రదాయం నుండి వచ్చిన ఒక పురాతన ఋషి (ఋషి), బృగు ఋషి వంశంలో జన్మించాడు. అతను శివుడు మరియు విష్ణువు ఇద్దరి భక్తుడిగా జరుపుకుంటారు, పురాణాల నుండి అనేక కథలలో ప్రస్తావించబడ్డాడు. శివుడు మార్కండేయుడిని రక్షించిన పురాణం వారణాసిలోని కైథిలోని గోమతి నది ఒడ్డున జరిగిందని చెబుతారు. ఈ ప్రదేశంలో మార్కండేయ మహాదేవ ఆలయం అని పిలువబడే పురాతన ఆలయం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు సామల పెంటయ్య, తేలివార్ రామకృష్ణ, ఎంగలి రాకేష్ కుమార్, రాజు, సాయి విఘ్నేష్, చిప్ప సాయి కిరణ్ , పసుపునూరి ప్రశాంత్, మచ్చ. సాయి పవన్ , సాయి ప్రణీత్, అచల్ పాల్గొన్నారు

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త**

శ్రీ మార్కండేయ జయంతిని పురస్కరించుకొని బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో గల పద్మశాలి కమ్యూనిటీ హాల్లో శ్రీ మార్కండేయ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా భవన కమిటీ సభ్యులు సింధం చంద్రయ్య ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాపల్లి సదానందం, గుల్లపల్లి నాగేశ్వరరావు, వడ్నాల వెంకన్న, దోమల సురవర్ధన్, గడదాసు మల్లయ్య, నూతి సుదర్శన్, కొంపల్లి సుదర్శన్, కొప్పుల శంకర్, ఆల్లి గురువయ్య, దండే భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉమా మహేశ్వర మార్కండేయ దేవాలయంలో..

కాగజ్‌నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీ లోగల శ్రీ ఉమామహేశ్వర మార్కండేయ దేవాలయంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ, అభిషేకము, భజన సంకీర్తనలతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్ కుమార్, గౌరవ అధ్యక్షులు గడదాసు నారాయణ, ఉపాధ్యక్షులు వంగరి రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల విశ్వేశ్వరరావు, గౌరవ సలహాదారులు బంక వీరయ్య, గడదాసు శంకరయ్య, సంయుక్త కార్యదర్శి దాసరి నారాయణ, ఎక్కలదేవి వెంకట రాములు, వంగరి రవి కుమార్, పరికిపండ్ల హరినాథ్, రాపెల్లి రాజన్న, భజన బృంద మిత్రులు, పద్మశాలి కుల బంధు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేస్తున్న పద్మశాలి నాయకులు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు



మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేసిన కమిటీ సభ్యులు



ఉమా మహేశ్వర మార్కండేయ దేవాలయంలో..

# డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సుగుణక్క



ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జైనూరు, జనవరి 21, ప్రభాతవార్త:**

జైనూరు మండలం జంగాం, బూసిమెట్ట గ్రామాల్లో ఈ నెల 22న గురువారం నిర్వహించనున్న రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం, వేదిక ఏర్పాట్లు, ప్రజల సౌకర్యాలు, భద్రతా చర్యలపై నాయకులతో సమీక్షించారు. పర్యటనను విజయవంతం చేయాలని, పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యేలా కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సుగుణక్క సూచించారు. ప్రజా సమస్యలను నేరుగా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఈ పర్యటన ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు బాధ్యతగా వ్యవహరించాలని ఆమె కోరారు. సుగుణక్క వెంట జంగాం సర్పంచ్ పెందోర్ అనుసయఅర్జున్, ఉప సర్పంచ్ సయ్యద్ సజాద్, ఆత్మ చైర్మన్ రాథోడ్ రమేష్, చిల్లె లక్ష్మన్, జాదవ్ రవి, బూసి మెట్ట సర్పంచ్ ఆత్రం సింధునగేష్, కొముర‌ం కట్టి, పుండాలిక్, కేజ్జు రావ్, సుదం, సుధాకర్, శ్యామ్‌రావ్ తదితరులు ఉన్నారు.

## డిప్యూటి సీఎం పర్యటనను విజయవంతం చేయాలి..

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు రానున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పర్యటనను విజయవంతంగా నిర్వహించాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పిలుపునిచ్చారు. ఈ మేరకు జైనూరు మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. గురువారం ఉదయం 10:00 గంటలకు జైనూరు మండలం జంగాం గ్రామ సమీపంలో డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం పలకడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జంగాం గ్రామంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేస్తారని చెప్పారు. మధ్యాహ్నం 12:00 గంటలకు బూసిమెట్ట క్యాంపు వద్ద పలు అభివృద్ధి పథకాల మంజూరును డిప్యూటీ సీఎం ప్రకటించి, ప్రజలతో ముఖాముఖి నిర్వహిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 1:00 గంటలకు కెరమెరి మండలం మోడీ గ్రామాన్ని సందర్శిస్తారని, అనంతరం జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పథకాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలన్నింటిని పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆత్రం సుగుణక్క కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు ఉయిక చందన్ షా, రాథోడ్ రాందాస్, ఉయిక చందు, కుమ్రం దుందేరావ్, శంకర్, పెందోర్ ప్రకాష్, దత్తు, అస్లాం, అబ్దుల్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## మండల సర్పంచుల ఫోరం కార్యవర్గం ఎన్నిక

**కెరమెరి, జనవరి 21, ప్రభాతవార్త :**

నూతన మండల సర్పంచుల ఫోరం కార్యవర్గాన్ని బుధవారం కెరమెరి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెందోర్ ఆనందరావు అధ్యక్షతన నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా ఆత్రం లక్ష్మణ్, మండల అధ్యక్షుడిగా కుమురం అంబరావు, ఉపాధ్యక్షుడిగా జాదవ్ అమూల్, ప్రధాన కార్యదర్శిగా చోలే నాగనాథ్, సంయుక్త కార్యదర్శిగా రాథోడ్ పుష్పలత, కోశాధికారిగా కావుడే తులసిరామ్, సలహాదారులుగా దుర్గం బుచ్చయ్య, ఆత్రం ఆనందరావు, రాథోడ్ బలవంతరావు ఆత్రం ధర్ము, కార్యవర్గ సభ్యులుగా నైక్ పార్వతిబాయి, ఆత్రం అన్నిగా, కార్పెత విమలబాయి, వడ్డగ్రే రోజా, జాటోత్ శారద లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమం సర్పంచులు కుంరం భీంరావ్. సిడం గంగు. కావడే నాగుబాయి. మాడవి శాంతబాయి. కుడ్మేత కొద్దు. జాదవ్ బీమ్లాబాయి. మాడవి చిత్ర రేణుక. మండడి అనుసయ. తుంరం లచ్చు. తదితరులు పాల్గొన్నారు



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి

## కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు పంపిణీ

**కెరమెరి, జనవరి 21, ప్రభాతవార్త :**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్, తహసీల్దార్ సంతోష్, కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనంద్ రావు, నిషాని సర్పంచ్ కుమురం అంబారావు, మెట్టపిప్రి సర్పంచ్ కుడ్మేత కొద్దు, అగరవాడ సర్పంచ్ రోజా, ఇందాపూర్ సర్పంచ్ బుచ్చయ్య, మాజీ ఎంపీపీలు అబ్దుల్ కలాం, పెందోర్ మోతిరాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాథోడ్ అంబాజీ, మాజీ ఎంపీటీసీ ఇఫ్తేకర్, మాజీ సర్పంచ్ జగన్నాథ్, ఉప సర్పంచులు వాగ్మరే శ్రీకాంత్, మడవి మడవి తుకారాం, నాయకులు షేక్ యునుస్, రూపులాల్, కంబాల వినేష్, నిషార్ అహ్మద్, పెందోర్ శ్రీనివాస్, జావీద్ఖాన్ మున్ను, ముజిబ్, రాంచందర్, బసీర్, వనస్పత్తి, సలీమ్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జెండా గూడలో అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ

**రెబ్బెన, జనవరి 21, ప్రభాతవార్త**

రెబ్బెన మండలం జెండాగూడ అంబేద్కర్ విగ్రహ కమిటీ, బౌద్ధ మహాసభ గ్రామ శాఖ కమిటీని జిల్లా ఆర్గనైజర్ సిద్ధార్థ బౌద్ధ విశ్వాస్ జగతాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం కమిటి సభ్యులు డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాధవాయిగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ దుర్గం సంధ్య మహేష్, బౌద్ధ ఉపవాసక్ ఉపాసిక డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న కమిటి



అభివృద్ధి పనులపై అధికారులతో చర్చిస్తున్న ట్రైనింగ్ ఐఎఫ్ఎస్ అధికారులు

## ట్రైనింగ్ ఐఎఫ్ఎస్ అధికారుల పర్యటన

**చింతలమానేపల్లి, జనవరి 21, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కర్జవెల్లి అటవీ రేంజ్‌ను బుధవారం నలుగురు ఐఎఫ్ఎస్ శిక్షణాధికారులు సందర్శించారు. క్షేత్రస్థాయి అధ్యయనంలో భాగంగా అటవీ పునరుద్ధరణ, వన్యప్రాణుల సంరక్షణ చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దిందా, బండేపల్లి బీట్లలో అటవీ శాఖ స్వాధీనం చేసుకున్న పోడు భూములను పరిశీలించారు. ఆక్రమణకు గురైన అటవీ భూములను ఎలా తిరిగి స్వాధీనం చేసుకున్నారన్న అంశంతో పాటు, వాటిలో చేపడుతున్న అటవీ పునరుద్ధరణ కార్యక్రమాలపై అధికారుల నుంచి సమాచారం పొందారు. అనంతరం కర్జవెల్లి రేంజ్ పరిధిలో కొనసాగుతున్న వివిధ అటవీ అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ ప్రోగ్రామ్‌లో భాగంగా నిర్వహించిన ట్రాన్సెక్ట్ వాక్‌లో శిక్షణాధికారులు పాల్గొన్నారు. అడవిలో వన్యప్రాణుల గణన విధానం, జంతువుల పాదముద్రలు తదితర ఆనవాళ్ల ఆధారంగా సంఖ్యను అంచనా వేయడం వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో కర్జవెల్లి రేంజ్ అటవీ అధికారి సుభాష్‌తో పాటు అటవీ శాఖ సిబ్బంది పాల్గొని శిక్షణాధికారులకు అవసరమైన సమాచారాన్ని అందించారు.

## ఆర్‌కే-7 గని కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటీయూసీ

### - క్షేత్రస్థాయిలో సమస్యలు పరిశీలించిన నాయకులు

**నస్పూర్, జనవరి 21, ప్రభాతవార్త**

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కే-7 గనిని బుధవారం ఏఐటీయూసీ నాయకులు సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గనిలోని ప్రతి విభాగాన్ని తిరుగుతూ క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను నాయకులు స్వయంగా గుర్తించారు. నాణ్యమైన హ్యాండ్ గ్లౌజెస్ పంపిణీ చేయకపోవడం వల్ల కార్మికులు తరచూ గాయాలపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యత లేని డ్రిల్ బిట్లు త్వరగా విరిగిపోతున్నాయని, వెంటనే మెరుగైన పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. చలికాలం ముదురుతున్నా కార్మికులకు ఇవ్వాల్సిన స్వెటరు) ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టారు. సపోర్ట్ మెన్లు, ట్రామర్ల కోసం ప్రత్యేక గదులను నిర్మించాలని యాజమాన్యాన్ని కోరారు. ప్రతి కార్మికుడికి లాకర్‌తో కూడిన కబోర్డుల సౌకర్యం కల్పించాలని సూచించారు. కొత్తగా చేరిన ట్రేడ్స్‌మెన్లకు అవసరమైన టూల్స్, హెల్పర్లను కేటాయించాలని కోరారు. దుమ్ము నివారణకు ఎస్ అండ్ పీసీ గేటు నుండి గని వరకు నిరంతరం నీటిని స్ప్రే చేయాలని పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో తగినంత మంది కార్మికులను నియమించి నాణ్యమైన బూట్లు సరఫరా చేయాలన్నారు. ఈ సమస్యలపై గని మేనేజర్‌ను కలిసి కలిసి కార్మికుల సమస్యలను వివరించగా, ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కందికట్ల వీరభద్రయ్య, ముష్కే సమ్మయ్య, బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఏరియా సెక్రటరీ అడ్డు శ్రీనివాస్, పిట్ సెక్రటరీ మారేపల్లి సారయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సదానందం, ప్రతినిధి రాజ్ కుమార్, నాయకులు బానేష్, పవన్, నాగరాజు, రవితేజ, కుమారస్వామి, పైడి తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు ఇబ్బంది లేకుండా జాతర ఏర్పాట్లు

**- జాతర నిర్వహణ కమిటి అధ్యక్షుడు తుమ్మరమేష్ - సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తులు**



సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



పిచ్చి మొక్కలు తొలగిస్తున్న దృశ్యం

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలంలోని మున్సిపల్ పంపు హౌస్ నందిగుడా పరిధిలో ఈనెల 28 నుండి 31వ తేదీ వరకు నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జాతర నిర్వహణ కమిటి అధ్యక్షుడు తుమ్మ రమేష్ తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి కుటుంబ సమేతంగా వేలాదిగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం జేసిబితో పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేయించారు. అదే విధంగా భక్తులకు త్రాగునీరు, పారిశుధ్య పనులను చేపడుతున్నట్లు తెలిపారు. బుధవారం రోజున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కోరిన కోరికలు తీర్చే అమ్మవార్ల గద్దెలకు మొక్కలు చెల్లించేందుకు కుటుంబ సమేంతంగా వచ్చి బంగారం (బెల్లం) గద్దెపై సమర్పించారు. పూజలతో భాగంగా అమ్మవార్లకు పసుపు, కుంకుమ సమంర్పించడంతో పాటు వడి బియ్యం సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధ్యక్షులు తుమ్మ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పోలోజు శ్రీనివాస్,పిరిసంగుల శ్రీనివాస్ తిరుమల్ రెడ్డి,కోట శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.




వరి నాట్లు వేస్తున్న విద్యార్థులు

## క్షేత్ర పర్యటనతో విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం

**దిలావర్‌పూర్, జనవరి 21, ప్రభాతవార్త**

విద్యార్థులను తరగతి గది నుండి బయటకు తీసుకువెళ్లి నిజ జీవిత వాతావరణంలో ప్రత్యక్ష అనుభవాన్ని అందించేందుకు క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లినట్లు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నాగభూషణ్ తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు ప్రపంచంపై అవగాహన పెరగడం, విజ్ఞానం సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గ్రామ సమీపంలో ఉన్న వరి నాటు క్షేత్రానికి విద్యార్థులను తీసుకెళ్లి వివరించారు. వరి నారు పోయడం, నాటు వేయడం తద్వారా ధాన్యం ఎలా వస్తుందో వివరంగా విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు వరి క్షేత్రంలోకి దిగి నాటు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోశెట్టి, గజేందర్, స్వప్న తదితరులు ఉన్నారు.

## బెల్లంపల్లి ఏరియాలో డైరెక్టర్ పర్యటన

**తాండూర్, జనవరి 21, ప్రభాతవార్త :**



బెల్లంపల్లి ఏరియాలో బుధవారం సింగరేణి డైరెక్టర్ తిరుమల రావు (ఈ అండ్ ఎం) బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్ రెడ్డితో కలిసి పర్యటించారు. జీఎం కార్యాలయంలో అన్ని విభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. ఏరియాలో వర్క్ షాప్ అధికారులు, స్టోర్స్ నిల్వలపై చర్చించారు. గోలేటి ఉపరితల గని పనుల ప్రగతిని సమీక్షించారు. ఏరియా అధికారులు డైరెక్టర్ కు మొక్కను అందించి శాలువతో సన్మానించారు. అనంతరం కైరిగూడ ఓసి పని స్థలాలను తనిఖీ చేశారు. స్టేజ్ పంపింగ్ విధానాన్ని చూసి అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఈ విధానం వలన అధిక వర్షాలు కురిసినప్పటికీ పంపులను తరలించే అవకాశం ఉండదన్నారు. పంపులు నడుపుతున్న మహిళ ఉద్యోగులతో మాట్లాడారు. నడిపే విధానాన్ని వారు వివరించారు. తర్వాత గోలేటి సిహెచ్పిని సందర్శించారు. వృధా పరికరాలతో ఎంట్రన్స్ వద్ద ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ బూమ్ బారియర్స్, చెక్ పోస్టును చూసి సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో కైరిగూడ ప్రాజెక్టు అధికారి మచ్చగిరి నరేందర్, ఏరియా ఇంజినీర్ కృష్ణమూర్తి, ఎస్ ఓ టు జి ఎం రాజమల్లు, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, సి హెచ్పి హెచ్ఓడి కోటయ్య, మేనేజర్ జే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**తాండూర్, జనవరి 21, ప్రభాతవార్త :**

తాంద్రు గ్రామానికి చెందిన ఒడ్నాల సారయ్యకు బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ఈసా, తాండూర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఎండి ఈసా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న సారయ్య కు వైద్యం చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయం నిధి నుండి రూ.60 వేలు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కృషితో మంజూరు అయ్యాయన్నారు. కార్యక్రమంలో సప్ప హరీష్ మాజీ వార్డ్ మెంబర్ పెద్ద బోయిన రాజేశం, మున్ను భాయ్, తదితరులు పాల్గొన్నారు.



బాధితుడికి సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న నాయకులు



## మొదలైన సమ్మక్క-సారక్క జాతర సందడి

**- ఎత్తు బంగారం సమర్పించుకుంటున్న భక్తులు**

**మందమర్రి, జనవరి 21, ప్రభాతవార్త**

మందమర్రి పట్టణంలో సమ్మక్క-సారక్క జాతర సందడి బుధవారం రోజున ఘనంగా ప్రారంభమైంది. పట్టణంలోని ప్రధాన వ్యాపార సముదాయాలు, మార్కెట్ ప్రాంతాలు భక్తజనంతో కిటకిటలాడుతున్నాయి. జాతర సందర్భంగా భక్తులు తమ భక్తి విశ్వాసాలకు ప్రతీకగా ఎత్తు బంగారం (బెల్లం) తులాభారంగా సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తులు తమ జీవితాల్లో ఎదురైన సమస్యలు తొలగించాలని, కుటుంబ సంక్షేమం, ఆరోగ్యం, ఉద్యోగం, వ్యాపార అభివృద్ధి వంటి కోరికలు నెరవేర్చుమని సమ్మక్క-సారక్కలను ప్రార్థిస్తూ ఎత్తు బంగారాన్ని సమర్పిస్తున్నారు. అలాగే ఇప్పటికే కోరిన కోరికలు నెరవేరిన వారు కృతజ్ఞతాభావంతో మొక్కులు తీర్చుకుంటూ అమ్మవారికి తమ బెల్లాన్ని తులాభారంగా అర్పిస్తున్నారు. జాతర నేపథ్యంలో పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతోంది. భక్తుల రాకతో వ్యాపారులు సందడిగా మారగా, బెల్లం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. సమ్మక్క-సారక్కలపై ఉన్న అపారమైన విశ్వాసం ఈ జాతర ద్వారా మరోసారి స్పష్టమవుతోంది. భక్తుల జై సమ్మక్క-సారక్క నినాదాలతో మందమర్రి పట్టణం మార్మోగుతూ, జాతర ఉత్సవం భక్తి పరవశంగా కొనసాగుతోంది.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**తాండూర్, జనవరి 21, ప్రభాతవార్త :**



మండలంలోని నీలాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని స్థానిక సర్పంచ్ పోలవేణి తిరుపతి, ఉప సర్పంచ్ రాపల్లి సతీష్ కోరారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈకి బుధవారం కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు సరిచేయాలని, ట్రాన్స్ ఫారం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, సింగరేణి రోడ్డు నుండి వడ్డెర కాలనీ అంగన్వాడి కేంద్రం వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఏఈ హామీ ఇచ్చారు.



## ధ్యానం చేస్తే ఏదైనా సాధించవచ్చు

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**నేరడిగొండ, జనవరి 21, ప్రభాతవార్త:**

ధ్యానం చేస్తే ఏదైనా సాధించవచ్చుఅని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం నెరడిగొండ మండలంలోని వాగ్ధారి గ్రామంలోని శ్రీ సద్గురు పులజిబాబా ఆలయ 23వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. పూజ అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పులజిబాబా చెప్పిన మాట ధ్యానం వల్ల ఏదైనా సాధించొచ్చు అనే మాట నిజమని అన్నారు. 1987లో కాలినడన పట్నాపూర్ వెళ్లి పులజిబాబా కలవడానికి వెళ్లడం జరిగిందన్నారు. పులజిబాబా మాటలు విన్నవారు మంచిమార్గాల్లో కొనసాగుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ విజయ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, ప్రీతం రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఆడేళ్ళు, సురేందర్, సోయం లక్ష్మణ్, మారుతి, సోమన్న, గోపి గణేష్, శ్రీధర్ రెడ్డి, పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల జేఏసీ భారీ ర్యాలీ

**నార్నూర్, జనవరి 20, ప్రభాతవార్త:**

ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళిత ప్రజలకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, దళితరత్న నర్సింగ్ మోరే మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనులతో కలిసి తర తరాలుగా నివసిస్తున్న రాజ్యాంగ ఫలాలు అందడం లేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ దళితులను అన్ని విషయాల్లో నిరక్ష్యం చేస్తున్నాయని అన్నారు. హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేపడతామని అన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత సంఘం నాయకులు

# మౌలిక వసతులపై ప్రత్యేక చొరవ చూపాలి

## - జిల్లా కలెక్టర్ కే.హరితకు ప్రజాసంఘాల వినతి

**ఆసిఫాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :**



వినతిపత్రం అందజేస్తున్న ప్రజాసంఘాలు

నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ కే.హరితను ప్రజాసంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలోని ప్రధాన సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో విద్య, వైద్యం, రోడ్డు సౌకర్యాల లోపంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ, పీజీ, సాంకేతిక కళాశాలలు ఏర్పాటు చేయాలని, పూర్తయిన బీసీ పోస్ట్ మెట్రిక్ కళాశాలను ప్రారంభించాలని కోరారు. డైట్ కళాశాల పరిశుభ్రం చేసి అడ్మిషన్లు ప్రారంభించాలన్నారు. ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో అదనపు గదులు నిర్మించడంతో పాటు ఎస్సీ, బీసీ హాస్టళ్లకు, గురుకులాలకు సొంత భవనాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లా ఆసుపత్రిలో డాక్టర్లు, టెక్నీషియన్లు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని, ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గుండి, అప్పపెల్లి, తుంపెల్లి, కనర్‌గాం, అనార్పల్లి వాగులపై వంతెనలు, కిరిడి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని, జనకాపూర్ క్రీడామైదానానికి సదుపాయాలు కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం టీకానంద్, కార్యదర్శి గొడిసెల కార్తీక్, టీఏజీఎస్ జిల్లా అధ్యక్షుడు కొరింగ మాల శ్రీ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం నిచల్ తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో ఆకట్టుకున్న చిన్నారుల క్రికెట్ టోర్నమెంట్

## - తొలి సారిగా మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో నిర్వహణ - క్రీడా ప్రతిభను కనబర్చిన చిన్నారులు



**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త :**

మార్వాడీ యువమంచ్ కాగజ్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా చిన్నారుల కోసం క్రికెట్ టోర్నమెంట్‌ను కాగజ్‌నగర్‌లో రైల్వే స్టేషన్ సమీపంలోని బాక్స్ క్రికెట్ మైదానంలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో 3 నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఈ టోర్నమెంట్‌కు చిన్నారులను లిటిల్ లెజెండ్స్, రైజింగ్ స్టార్స్, యంగ్ వారియర్స్ మూడు జట్లుగా విభజించారు. క్రికెట్ పోటీలో చిన్నారులు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, క్రీడాస్ఫూర్తితో ఆటలాడి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. తల్లిదండ్రులు, శ్రేయోభిలాషుల ప్రోత్సాహం ఈ కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. ఈ టోర్నమెంట్‌లో నితిన్ మంత్రి మార్గదర్శకత్వంలో ఆడిన యంగ్ వారియర్స్ జట్టు విజేతగా నిలిచింది. అక్షత్ బియాని మార్గదర్శకత్వంలోని రైజింగ్ స్టార్స్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. అలాగే అభిషేక్ అసావా మెంటార్‌గా ఉన్న లిటిల్ లెజెండ్స్ జట్టు కూడా మంచి ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన నిర్వాహక కమిటీ సభ్యులను నిర్వాహకులు అభినందించారు. నేటి బిజీ జీవనశైలిలో చిన్నారులను అవుట్‌డోర్ ఆటల వైపు ప్రోత్సహించడం ఎంతో అవసరమని, ఈ టోర్నమెంట్ ఆ దిశగా మంచి ప్రయత్నమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ, సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. మార్వాడీ యువ మంచ్ కాగజ్‌నగర్ శాఖ నిర్వాహకులు ప్రోగ్రామ్ కన్వీనర్ దీపక్ జాజుసహా, కన్వీనర్ దిలీప్ జోషి, ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ లోయా, సెక్రటరీ అభిషేక్ అసావా, ట్రెజరర్ శుభమ్ లోయా, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన సర్పంచ్

**లింగాపూర్, జనవరి 21, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను లింగాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాదవ్ రాజశేఖర్ సందర్శించారు. ముందుగా నూతన సర్పంచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, పాఠశాలలో ప్రహరీ గోడ లేకపోవడంతో పశువులు విచ్చలవిడిగా పాఠశాల మైదానంలోని మొక్కలను నాశనం చేస్తున్నాయని, పాఠశాలకు రెండు అదనపు తరగతి గదులను ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల పట్ల శ్రద్ధతో ఉండాలని, విద్యార్థులు హాజరు శాతం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలని స్థానిక సర్పంచ్ పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు జాదవ్ రమేష్, రాథోడ్ భావ్ రావు, ఆడే అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

# సర్పంచ్ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్ అందజేత



యువకులకు వాలీబాల్ కిట్ అందజేస్తున్న సర్పంచ్, ఎస్సై

**పెంచికల్ పేట్, జనవరి 21, ప్రభాతవార్త :**

మండలంలోని బొంబాయిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రగుంట గిరిజన గ్రామ యువకులకు సర్పంచ్ పొట్టే ఉమా మహేష్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్సై అనిల్ కుమార్ చేతుల మీదుగా వాలీబాల్ కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడాల్లోను రాణించాలని తెలిపారు. అనంతరం ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసన్ని పెంపొందించడంతో పాటు వ్యక్తుల మధ్య పోటీతత్వాన్ని పెంచుతాయాని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యాకరమైన జీవనశైలిని అలవార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రఘునాథ్, వార్డు సభ్యులు మల్లేష్, సామాజిక కార్యకర్త ప్రకాష్, గ్రామస్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# కుక్కలు, కోతుల బెడదను అరికట్టాలి

## - మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టక పోతే ఆందోళన చేస్తాం

## - అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు డిమాండ్

**లక్షెట్టిపేట, జనవరి 21, ప్రభాతవార్త**



పట్టణంలో కుక్కలు, కోతులు పెరిగిపోయాయని, వాటిని అరికట్టక పోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. కోతులు, కుక్కలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి నియంత్రణకు మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కోతులు, కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఎందుకు చేయించడం లేదన్నారు. ఏదైనా సంఘటనలు జరిగిన వెంటనే తూ తూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటనలకే అధికారులు పరిమితమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రకరకాల రోగాలతో బాధ పడుతున్న కుక్కలను చికిత్స చేయించకుండ వదిలివేయడంతో ప్రజలకు పలు రోగాలు వచ్చే ప్రమాదముందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కుక్కలను, కోతులను పట్టణం నుండి తరలించాలని డిమాండ్ చేశారు. లేనియెడల తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

## - దరఖాస్తులకు చివరి తేదీ ఈనెల 25

## - గురుకుల ప్రిన్సిపల్ కె. రమ కళ్యాణి

**లక్షెట్టిపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త**



తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష టీజీ సెట్ 2026 ద్వారా, వచ్చే 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి లో ప్రవేశాలకు, 6 వ తరగతి నుండి నుండి 9 వ తరగతి వరకు అందుబాటులో ఉన్న ఖాళీలు నింపుటకై, అర్హులైన బాల బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్/మంచిర్యాల జిల్లా సాంఘిక సంక్షేమ కళాశాలల డిసిఓ కోటూరి రామ కళ్యాణి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ దరఖాస్తులు సమర్పించుటకు ఈనెల 25 చివరి తేదీ అని, ప్రిన్సిపల్/డిసిఓ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న బాల బాలికలకు అర్హత పరీక్ష ఫిబ్రవరి 22న నిర్వహించబడుతుందని, అర్హత గలవారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న బాల బాలికలు 5వ తరగతికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని, ఈ పరీక్ష ద్వారా మెరిట్‌లో ఎంపికైన బాల బాలికలకు, అడ్మిషన్ల కేటాయింపు కోసం, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, జనరల్ వెల్ఫేర్ గురుకులాలను, ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన పరిగణలోనికి తీసుకోబడుతుందన్నారు. రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజిగిరి ఫైనాన్స్ స్కూల్స్‌లలో, రాష్ట్రస్థాయి మెరిట్‌ను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఆసక్తి గలవారు దగ్గర్లోని మీసేవ ఇంటర్నెట్ కేంద్రాలను సంప్రదించ వలసిందిగా సూచించారు. ఒక విద్యార్థి, ఒక ఫోన్ నెంబర్ మీద మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందనీ, దరఖాస్తు చేసుకునే సమయంలో అభ్యర్థి ఫోటో, సంతకం, కులము, ఆదాయము, జనన ధ్రువీకరణ పత్రాలు, 2025-26 విద్యా సంవత్సరం స్టడీ సర్టిఫికెట్ దరఖాస్తు ఫారంతో జతపరచాలని సూచించారు. దరఖాస్తు రుసుము 100 రూపాయలు ఉంటుందని వివరించారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల ఖాళీలకు దరఖాస్తు చేసే వారికి ఇవే నియమాలు వర్తిస్తాయన్నారు.

# నేడు నాగోబా జాతరకు స్థానిక సెలవు

**ఆసిఫాబాద్, జనవరి 21,ప్రభాతవార్త :**

ఆదిలాబాద్ జిల్లాలోని కేస్లాపూర్ లో నిర్వహించే నాగోబా జాతరకు ఆసిఫాబాద్ జిల్లాలోని విద్యా సంస్థలకు గురువారం స్థానిక సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరిత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ ప్రభుత్వ విద్య సంస్థలకు సెలవు వర్తిస్తుందని, దీనికి బదులుగా ఫిబ్రవరి నెలలో వచ్చే రెండవ శనివారం ఫిబ్రవరి 14న విద్యాసంస్థలు పనిచేయాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు

# సమాచార హక్కు చట్టంపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు**

**ఆసిఫాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:**

సమాచార హక్కు చట్టంపై పౌర సంబంధాల అధికారులు, సహాయ పౌర సంబంధాల అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల ఎన్ఐసి కాన్ఫరెన్స్ హాల్ లో అన్ని శాఖల పౌర సంబంధాల అధికారులు, సహాయ పౌర సంబంధాల అధికారులకు నిర్వహించిన రెండో రోజు శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారితనం ఉంటుందని, జిల్లా అధికార యంత్రాంగం అదుపులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. సమగ్ర విధి నిర్వహణ, అవినీతి నియంత్రణ సమాచార హక్కు చట్టం ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. అర్జీదారుడు కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అందించాలని, సమాచార హక్కు చట్టం సామాన్యుడి హక్కు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం శిక్షకులు జి.కిషన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్ బాధ్యతల స్వీకరణ

**మందమర్రి, జనవరి 21, ప్రభాతవార్త**

మందమర్రి పట్టణంలో బుధవారం పోలీస్ శాఖలో నూతన నియామకాలు అమలులోకి వచ్చాయి. సాధారణ బదిలీల్లో భాగంగా మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పర్స రమేష్ బాధ్యతలు స్వీకరించగా, మందమర్రి పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా గోపతి నరేష్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్‌లు మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని, అయితే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. నిషేధిత గుట్కా, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ విక్రయాలను అరికట్టడమే కాకుండా, మహిళల పట్ల అసభ్య ప్రవర్తనకు పాల్పడే వారు, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజలు ఎలాంటి సమస్య ఎదురైన వెంటనే డయల్-100 నంబర్ ద్వారా పోలీస్ సహాయం పొందాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ప్రజల సహకారంతో మందమర్రిని శాంతియుత ప్రాంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.



మందమర్రి సీఐ పర్స రమేష్





మందమర్రి ఎస్సై గోపతి నరేష్

## ఉప ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన

# ప్రదేశాలను పరిశీలించిన ఎస్పీ



**కెరమెరి, జనవరి 21, ప్రభాతవార్త :**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ నితికా పంత్ కెరమెరి మండలం మోడీ ఆశ్రమ పాఠశాలలో ఉప ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించారు. పర్యటన సందర్భంగా చేపట్టే బందోబస్తు ఏర్పాట్లపై అక్కడున్న పోలీస్ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. భద్రతా చర్యల్లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల మళ్లింపు, సభా ప్రాంగణ భద్రత తదితర అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఉప ముఖ్యమంత్రి పర్యటన సజావుగా, విజయవంతంగా సాగేందుకు శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ నితికా పంత్ సూచించారు.

# వైభవంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**తాండూర్, జనవరి 21, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో బుధవారం శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను ఆలయ కమిటీ, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయ మహర్షికి ఆలయ అర్చకులు కిషోర్ పంచామృత అభిషేకము భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయం నుంచి తాండూర్, బోయపల్లి బోర్డ్, తంగళ్ళపల్లి, ఐబి మీదుగా ఆలయం వరకు శ్రీ మార్కండేయ మహర్షి శోభయాత్ర, బైక్ ర్యాలీ నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, పద్మశాలి కుల బాంధవులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో విద్యా భారతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు సురభి ఆగమరావ్, ఎంపీడీవో శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, రాజీవ్ నగర్ సర్పంచ్ మామిడాల లలిత, తాండూర్ ఉప సర్పంచ్ సత్యనారాయణ, పద్మశాలి కుల బాంధవులు రాంపల్లి ఈశ్వర్, బండి లింగయ్య, వనమాల కైలాసం, మావిలాల రమేష్, వాసాల అనిల్ కుమార్, మద్దికుంట చందు, మామిడాల రాజేశం, బంక వెంకటేశ్వర్లు, జే. రమేష్, కామని శ్రీనివాస్, రాము, బండి జనార్ధన్, మంచికట్ల ప్రభాకర్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలలో పాల్గొన్న నేతలు, పద్మశాలి కుల బంధువులు